# ఓయూలో నిరుద్యోగుల కోసం ప్రైవేటు సంస్థల జాబ్‌మేళా

**మన తెలంగాణ/సిటీబ్యూరో :** నిరుద్యోగ యువతీ,యువకులకు ప్రైవేటు రంగంలో ఉద్యోగాల కోసం ఈనెల 18న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సమీపంలోని మోడల్ కెరియర్ సెంటర్‌లో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు యుఈబి డిప్యూటీ చీప్ అధికారి ఎస్. అనంతరెడ్డి తెలిపారు. బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ ట్రైట్ డేటా సొల్యూషన్, బేసిక్ సబ్ కే ఐ ట్రాన్సుసొల్యూషన్స్ వంటి ప్రైవేటు కంపెనీలో పనిచేయుటకు 150 ఉద్యోగాల ఎంపికకు మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు డిగ్రీ ఉత్తీర్ణత సాధించాలని, ఆదార్ ఆపరేటర్, కస్టమర్ సర్వీస్ రిప్రసెంటేటివ్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు జరుగుతాయని, ఎంపికైన వారికి నెలకు వేతనం రూ. 10వేలు నుంచి రూ. 15వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటా, విద్యార్హతల సర్టీఫికెట్ జీరాక్స్ కాఫీలతో ఈనెల 18న ఉదయం 10.30గంటలకు జరుగు జాబ్‌మేళాకు హాజరు కావాలని కోరారు. వివరాలకు కోసం రఘపతి యంగ్ ప్రొఫెషనల్ . 8247656356 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.